www.methukuseema news
Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం
తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | ఆదివారం | 20 అక్టోబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy
పేజీలు :05 వేల : 5.00




## రాంచీలో రాహుల్ గాంధీతో భట్టి విక్రమార్క సమావేశం

- ఝార్ఖండ్ కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకులుగా భట్టివిక్రమార్క
- రాంచీలో ఉన్న మల్లు భట్టి విక్రమార్క
- రాహుల్ గాంధీ రావడంతో శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించిన భట్టివిక్రమార్క





హైదరాబాద్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క భేటీ అయ్యారు. ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకుడిగా భట్టివిక్రమార్క ఉన్నారు. దీంతో ఆయన ప్రస్తుతం రాంచీలో మకాం వేశారు. ఈ రోజు రాంచీకి కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ వచ్చారు. రాహుల్ గాంధీకి భట్టివిక్రమార్క మిగతా 2 లో..

# త్యాగాల చరిత్ర గాంధీ కుటుంబాలది

- దోపిడీ చేసిన చరిత్ర కెసిఆర్ కుటుటంబానిది
- హైడ్రా ఆక్రమణదారుల్లో అంకుశంలా పనిచేస్తోంది
- రాజీవ్ సద్భావనా యాత్రలో సిఎం రేవంత్ నిప్పులు




హైదరాబాద్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణను దోపిడీ చేసిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిది కాగా, దేశం కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన ఘనత గాంధీ కుటుంబానిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలు సైతం అర్పించారని.. అదే విధంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి పదవిని సైతం త్యాగం చేశారని రేవంత్ పేర్కొన్నారు. చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ మంత్రి గీతారెడ్డికి రాజీవ్ గాంధీ సద్భావనా అవార్డును సీఎం రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సమగ్రత కోసం రాజీవ్ గాంధీ 34 ఏళ్ల క్రితం సద్భావన యాత్ర చేపట్టారు. ప్రతి ఏడాది అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వస్తున్నాం. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలు అందించిన మాజీ మంత్రి గీతా రెడ్డిని సద్భావన అవార్డుకు ఎంపిక చేసినందుకు సంతోషంగా ఉంది. రాజకీయాల్లో ఉంటే పదవుల కోసం మిగతా 2 లో..

## బండి సంజయ్ నిరసన తెలిపితే అడ్డుకోలేదు... మావాళ్లను అరెస్ట్ చేశారు

- గ్రూప్-1 అభ్యర్థుల నిరసనకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నేతలు
- శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ కుమార్, ముఠా గోపాల్, దాసోజ్ శ్రవణ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు
- బండి సంజయ్ గంటల పాటు నిరసన తెలిపినా అడ్డుకోలేదన్న హరీశ్ రావు
- బీజేపీ, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం బట్టబయలైందన్న మాజీ మంత్రి




## గ్రూప్-1 పరీక్షలు జరుగుతాయి అభ్యంతరాలుంటే సుప్రీంకోర్టుకు వెళ్లవచ్చు

- గ్రూప్-1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోపస్త్ ఏర్పాటు చేశామన్న డీజీపీ
- పరీక్షలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడి
- నిరసన పేరుతో రోడ్ల పైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడతామంటే కుదరదని వ్యాఖ్య



హైదరాబాద్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : కోర్టు ఆదేశాల ప్రకారమే గ్రూప్-1 పరీక్షలు జరుగుతాయని, హైకోర్టు ఆదేశాలపై అభ్యంతరాలు ఉంటే సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చునని తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... గ్రూప్-1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కోర్టు ఆదేశాల ప్రకారం పరీక్షలు నిర్వహిస్తామని, కానీ నిరసన పేరుతో రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శాంతిభద్రతలను రక్షించాలనే నిన్న గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనను అరికట్టామన్నారు.

## పోలీస్ డ్యూటీమీట్ ముగింపు వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్ట మొదటిసారి నిర్వహించిన పోలీస్ డ్యూటీమీట్ ముగింపు వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. రాజాబహదూర్ వెంకటరామారెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో జరిగిన ఈ వేడుకలో పోలీసులకు వారు దిశానిర్దేశం చేశారు. పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టడంలో అనుసరించాల్సిన విధి విధానాలపై రూపొందించిన పుస్తకాన్ని ముఖ్యమంత్రి గారు ఆవిష్కరించారు. పోలీసు శాఖకు సంబంధించి వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ట్రోఫీలు అందజేశారు. మొదటి బహుమతి పొందిన టీమ్‌కు రూ. 5 లక్షలు, రెండో బహుమతికి రూ3 లక్షలు, మూడో బహుమతిగా రూ. 1.5 లక్షల నగదు అవార్డును ప్రకటించారు. క్షేత్రస్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు తెలంగాణ పోలీసు శాఖకు స్ఫూర్తినిచ్చే విధంగా డ్యూటీ మీట్ కార్యక్రమం నిర్వహించినందుకు ఈ సందర్భంగా ఆ శాఖను అభినందించారు. నేషనల్ పోలీస్ డ్యూటీ మీట్‌లో కూడా తెలంగాణ పోలీసులు రాణించాలని ఆకాంక్షించారు. అందుకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని చెప్పారు. దేశంలోనే మిగతా పోలీసులకు ఆదర్శంగా నిలువాలని కోరారు. సైబర్ క్రైమ్స్, మాదక మిగతా 2 లో..

## మూడు నెలలు మూసీ పక్కనే ఉంటా - కేటీఆర్



- మూసీ పక్కనే ఉండాలని రేవంత్ రెడ్డి సవాల్ చేశారన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోంది బ్యూటిఫికేషన్ కాదు... లూటిఫికేషన్ అని వ్యాఖ్య
- నాగోల్‌లో మురుగు శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన కేటీఆర్

హైదరాబాద్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కేటీఆర్, హరీశ్ రావు మూడు నెలల పాటు మూసీ పరీవాహక ప్రాంతంలో ఉండాలని, అక్కడ ఉంటే కనుక వారు చెప్పినట్లు తాను నడుచుకుంటానని సీఎం ఇటీవల అన్నారు. ఈ సవాల్‌ను కేటీఆర్ స్వీకరించారు. మూసీ పక్కన మూడు నెలలు ఉండేందుకు తాము సిద్ధమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోంది బ్యూటిఫికేషన్ కాదని... లూటిఫికేషన్ అని అన్నారు. నాగోల్‌లోని మురుగు మిగతా 2 లో..

## చలో సెక్రటేరియట్ అదుపులోకి తీసుకున్న పోలీసులు



- గ్రూప్-1 అభ్యర్థులను పరామర్శించేందుకు వెళ్లిన బండి సంజయ్
- విద్యార్థులతో కలిసి సచివాలయానికి బయలుదేరిన సంజయ్
- హర్యానా, జమ్ము కశ్మీర్‌లో కాంగ్రెస్ ఖర్చు చేసిన డబ్బు బీఆర్ఎస్‌దేనని ఆరోపణ మిగతా 2 లో..

# త్యాగాల చరిత్ర గాంధీ కుటుంబాలది

మొదటిపేజీ తరువాయి కానీ గత ఎన్నికల్లో ఏమి ఆశించకపోగా, పోటీ చేయని గొప్ప వ్యక్తి గీతారెడ్డి' అని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే దేశంలో పేదలకు మేలు జరిగింది. పేదలకు మేలు జరిగేది గాంధీకుటుంబంతో మాత్రమే. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని అందరికీ తెలుసు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవులను త్యాగం చేశారు. గాంధీ కుటుంబానికి, దోపిడీ చరిత్ర ఉన్న వారికి ఏమైనా పోలిక ఉందా? అని ప్రశ్నించారు. ఆక్రమణలకు పాల్పడ్డ బడా బాబుల పట్ల భూతం హైడ్రా అని రేవంత్ రెడ్డి అన్నారు. నాళాలు, చెరువులను, ప్రభుత్వ భూములను, ఆక్రమించుకుని పెద్ద పెద్ద బిల్డింగులు, ఫాం హౌస్ లు కట్టిన వారిపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. అక్రమాలకు పాల్పడిన మదపుటేనుగులను అణచడానికి హైడ్రా అంకుశంలా పనిచేస్తుంద న్నారు. అయితే కొందరు ఉద్దేశపూర్వకంగా హైడ్రాను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ బిజినెస్ ను సైతం దెబ్బ తీయాలని కుట్ర జరుగుతోందన్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకుని హైడ్రా వారిపై చర్యలు తీసుకుంటుంటే బిల్లా రంగాలు వచ్చి బుల్డోజర్లకు అడ్డ పడతామంటున్నారు. మూసీ వద్దకు కాదు, జన్వాడ ఫామ్ హౌస్ కు పోదాం. గుల్బాపూర్ నాలాను ఆక్రమించుకుని కేటీఆర్ ఫామ్ హౌస్ కట్టలేదా? అని రేవంత్ ప్రశ్నించారు. ఫామ్ హౌస్ కు బుల్డోజర్ వస్తుందనే బీఆర్ఎస్ నేతలు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. హరీశ్.. నీలాంటి వాళ్లు కాదు.. ఫామ్ హౌస్ లో పడుకున్న వాళ్లను రమ్మను, నేను కూడా వస్తా.. నీది ఒక స్థాయేనా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవనం వేరు, హైడ్రా వేరు. మూసీలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. ట్రాఫిక్ సమస్య, నాళాల పునరుద్ధరణకు అడ్డుకట్ట వేయడానికే హైడ్రా పనిచేస్తోంది. మీరు చెప్పినట్టు అక్కడికి ఇక్కడికి కాదు, ఫామ్ హౌస్ కు రమ్మని సవాల్ చేశారా? అని ప్రశ్నించారు. వాళ్ల ఫామ్ హౌస్ ల వద్దకు ఎప్పుడు రావాలో అది కూడా హరీష్ రావు చెప్పాలన్నారు. హరీశ్ రావు, కేటీఆర్ ఫామ్ హౌస్ లకు సంబంధించి అఖిలపక్షం పిలిచి, నిజ నిర్ధారణ కమిటీతో నిజాలు ఏంటో తేల్చేద్దామని పిలుపునిచ్చారు.

# రాంచీలో రాహుల్ గాంధీతో భట్టి విక్రమార్క సమావేశం

మొదటిపేజీ తరువాయి ఆహ్వానించారు. ఇండియా కూటమిలో ఉన్న కాంగ్రెస్, ఝార?ండ్ ముక్తి మోర్చా, ఆర్జేడీ కలిసి ఎన్నికల్లో పోటీ చేయనున్నాయి. ఇప్పటికే పార్టీల మధ్య పొత్తు కుదిరింది. 81 అసెంబ్లీ స్థానాలకు గాను 70 చోట్ల జేఎంఎం, కాంగ్రెస్ పోటీ చేయనున్నాయి. మిగిలిన 11 స్థానాల్లో ఆర్జేడీ, వామపక్షాలతో చర్చలు జరుగుతున్నాయి. ఝార?ండ్‌లో నవంబర్ 13, 20 తేదీల్లో రెండు దశాల్లో పోలింగ్ జరగనుంది. అదే నెల 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# బండి సంజయ్ నిరసన తెలిపితే అడ్డుకోలేదు... మావాళ్లను అరెస్ట్ చేశారు

హైదరాబాద్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ వచ్చి గంటలపాటు నిరసన తెలియజేస్తుంటే అడ్డుకోని కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపితే మాత్రం అరెస్ట్ చేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల నిరసనకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ముఠా గోపాల్, దాసోజు శ్రవణ్, ఇతర నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి అరెస్ట్‌ను హరీశ్ రావు ఖండించారు. బండి సంజయ్ గంటలపాటు నిరసన తెలిపినా అడ్డుకోలేదని, కానీ తమ పార్టీ నేతలను వెంటనే అరెస్ట్ చేయడంతోనే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఉన్న చీకటి ఒప్పందం బట్టబయలైందన్నారు. బీఆర్ఎస్ నేతల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును ఖండిస్తున్నట్టు తెలిపారు. రాజకీయాలు పక్కనబెట్టి ముందు విద్యార్థుల సమస్య పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆపాలని హరీశ్ రావు హితవు

# పోలీస్ డ్యూటీమీట్ ముగింపు వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి కొత్త పుంతలు తొక్కుతున్న నేరాలను అరికట్టడానికి పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు.కానిస్టేబుల్ కిష్టయ్య లాంటి ఎంతో మంది త్యాగాలను తెలంగాణ ప్రజలు మరిచిపోలేదు. పోలీసు ఉద్యోగం జీవనోపాధి కోసం చేసే ఉద్యోగం కాదు. ఇదొక భావోద్వేగం.పోలీసు కుటుంబాల కష్టం, నష్టాన్ని గమనించే అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభిస్తున్నాం.శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నందునే హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగింది.రాష్ట్రంలోకి గంజాయి లాంటి మత్తుపదార్థాలు సరిహద్దు జిల్లాల పోలీసులు అప్రమత్తంగా ఉండాలి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2013 లో కాకినాడలో జరిగిన పోలీస్ డ్యూటీ మీట్ తర్వాత తెలంగాణలో తొలిసారి డ్యూటీ మీట్ నిర్వహణకు అంగీకరించడంపై డీజీపీతో పాటు పోలీసు ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హోం సెక్రెటరీ రవి గుప్తా , డీజీపీ జితేంద్ర , ఇంటలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి , తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీపీ (సీఐడీ) శిఖా గోయల్ , ఇతర ఉన్నతాధికారులు, వివిధ విభాగాల పోలీసులు పాల్గొన్నారు.

# మూడు నెలలు మూసీ పక్కనే ఉంటా - కేటీఆర్

మొదటిపేజీ తరువాయి మంత్రులు, జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాడు రూ.386 కోట్లతో కేసీఆర్ ప్రభుత్వం 31 మురుగు శుద్ధి కేంద్రాలను నిర్మించేందుకు సిద్ధమైందన్నారు. వారసత్వ సంపదలను కాపాడుతూనే అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని పేర్కొన్నారు. రూ.545 కోట్లతో 15 బ్రిడ్జిలు నిర్మించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.మూసీ నిర్వాసితులకు ఇస్తున్న ఇళ్లు కూడా కేసీఆర్ నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లే అన్నారు. మూసీ పక్కన మూడు నెలల పాటు ఉండాలని తనకు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారని, ఆయన సవాల్‌కు తాను సిద్ధమే అన్నారు. దమ్ముంటే మూసీ నది లోతు పెంచి... కోల్‌కతా వంటి నగర నిర్మాణం చేయాలన్నారు. మూసీ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, వారి తరఫున న్యాయపోరాటం చేస్తామన్నారు.

# చలో సెక్రటేరియట్ అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌ని హైదరాబాద్‌లోని అశోక్ నగర్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్రూప్-1 అభ్యర్థులకు మద్దతుగా ఛలో సచివాలయం కార్యక్రమానికి ఆయన పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు అయనను అదుపులోకి తీసుకున్నారు. నిన్న గ్రూప్-1 అభ్యర్థుల మీద పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. వారిని పరామర్శించేందుకు బండి సంజయ్ అశోక్ నగర్ వెళ్లారు. వారిని పరామర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రూప్-1 అభ్యర్థులతో కలిసి సచివాలయానికి ర్యాలీగా బయలుదేరారు. పోలీసులు ర్యాలీని అడ్డుకోవడంతో వారితో బండి సంజయ్ వాగ్వాదానికి దిగారు. తాము సచివాలయానికి వెళ్లి తీరుతామని స్పష్టం చేశారు. దీంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

# పిల్లలు బాగా చదవాలంటే ఇలా చేయండి



హైదరాబాద్,అక్టోబర్ 14 ( మెతుకు సీమ న్యూస్) : 1.ప్లానింగ్ ప్లానింగ్ అనేది ప్రతి అంశానికి చాలా ముఖ్యం. చదువుకోవడానికి కూడ ప్లానింగ్ ఉండాలి. ఎప్పుడు చదవాలి? ఎంత చదవాలి? ఎలా చదవాలి? అని ప్లాన్ వేసుకోవాలి. 2.మంచి ప్రదేశం పిల్లలు చదువుకునే చోట సరైన లైట్ ఉండేట్లు చూసుకోవాలి. పిల్లలు రిలాక్స్ గా ఉండేటట్టు మీరు వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి. 3.బ్రేక్ తీసుకోవడం చదివేటప్పుడు మధ్య మధ్యలో బ్రేక్ తీసుకునేలా పిల్లలకు చెప్పండి.అదే పనిగా చదివితే ఇబ్బందులు వస్తాయి. విరామాలు తీసుకుని చదివితే ఎక్కువ విషయాలు జ్ఞాపకం ఉంటాయి. 4.సోషల్ మీడియా వద్దు సోషల్ మీడియా వంటి వాటికి పిల్లలు డిస్టర్బ్ అవ్వకుండా చూసుకోవాలి. స్క్రీన్లను ఆకర్షితులు అయితే చదువుకోవడానికి ఆసక్తి రాదు. 5.మంచి నీళ్లు నీళ్లు తీసుకోకుండా అదేపనిగా చదవడం



మంచిది కాదు. సరిపడా నీళ్లు తీసుకోవాలి. అప్పుడే ఆరోగ్యం బాగుంటుంది. హైడ్రేట్ గా ఉండే మెదడు పనితీరు బాగుంటుంది. 6.ఆహారం పిల్లలకు మంచి ఆహారం ఇవ్వాలి . పిల్లలు సమయానికి తినేటట్టు చూసుకోవాలి. అలాగే హెల్తీ ఫుడ్ మాత్రమే పెట్టండి. పండ్లు, కూరగాయలు ఎక్కువగా అందించండి. 7.ప్రోత్సహించడం పిల్లలు బాగా చదువుకునేటట్టు , పిల్లలకు చదువుపై ఆసక్తి కలిగేటట్టు ప్రోత్సహించాలి. వాళ్ళని ప్రోత్సహిస్తే చాలా బాగా చదువుతారు. 8.ఫోర్స్ చేయవద్దు చాలా మంది తల్లిదండ్రులు పిల్లల్ని చదువు విషయంలో చాలా ఒత్తిడి పెడుతుంటారు. అలా ఒత్తిడి లేకుండా వారికి చదువు విలువ తెలియజేస్తే ఆసక్తి పెరిగి చాలా బాగా చదువుతారు. 9.నిద్రఉదయం, రాత్రి అదేపనిగా చదువుకోకూడదు. నిద్రపోకుండా ఉంటే ఆరోగ్యం పాడవుతుంది.- శేఖర్ ఎర్రోళ్ళ (సమత స్కూల్ ) గ్రామం గొల్లపల్లి, మండలం కొండాపూర్, జిల్లా సంగారెడ్డి.

# తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు..

## ఎల్లో అలర్ట్..!!



హైదరాబాద్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సంబంధిత జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు.ఉత్తర తమిళనాడు తీరానికి సమీపంలో సముద్ర మట్టానికి సగటున 5.8 కిలోమీటర్ల ఎత్తులో అల్పపీడనం ఏర్పడింది. సోమవారం నాటికి అల్పపీడనం ఏర్పడి, 23వ తేదీ నాటికి ఉత్తర వాయువ్యానికి కదులుతుంది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జైశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, హైదరాబాద్ , మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబలో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జైశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉంది. అదనంగా, సోమ, మంగళవారాల్లో పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రభావిత ప్రాంతాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు.

# తెలంగాణ కేబినెట్ సమావేశం 26వ తేదీకి వాయిదా

- ఈ నెల 23న జరగాల్సిన కేబినెట్ సమావేశం
- రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం
- సమావేశం వాయిదా పడినట్లు వెల్లడించిన సీఎస్



హైదరాబాద్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : ఈ నెల 23న జరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం 26వ తేదీకి వాయిదా పడింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. ఈ నెల 26న సాయంత్రం నాలుగు గంటలకు సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగుతుందని వెల్లడించారు. కేబినెట్ సమావేశం వాయిదా పడటానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.ఈ కేబినెట్ సమావేశంలో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు, హైడ్రా ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత కల్పించడం, రెవెన్యూ చట్టం, మూసీ బాధితుల అంశం, వరద నష్టం, రైతుభరోసా తదితర అంశాలపై చర్చించే అవకాశముంది. ఈ మేరకు వివరాలను సిద్ధం చేయాలని

# ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నివాసంపై డ్రోన్ దాడి




హైదరాబాద్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : హిజ్బుల్లా స్థావరాలను సమూలంగా ధ్వంసం చేయడం లక్ష్యంగా లెబనాన్‌లో దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్‌కు బిగ్ షాక్ తగిలింది. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు నివాసం టార్గెట్‌గా డ్రోన్ దాడి జరిగింది. కీలకమైన ఈ పరిణామాన్ని ఇజ్రాయెల్ ప్రభుత్వ అధికారులు కూడా నిర్ధారించారు. సిజేరియాలో ఉన్న ప్రధాని నెతన్యాహు ఇల్లు లక్ష్యంగా డ్రోన్‌ను ప్రయోగించారని, అత్యాధునిక గగనతల రక్షణను దాటి మరీ ఈ డ్రోన్ వచ్చిందని అధికారులు తెలిపారు. లెబనాన్ నుంచి ఈ డ్రోన్‌ను ప్రయోగించారు.కాగా దాడి ఘటన జరిగిన సమయంలో ప్రధాని నెతన్యాహు, అతడి భార్య ఇంట్లో లేరని ప్రధాని ప్రతినిధి ఒకరు ధృవీకరించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేదని తెలిపారు. కాగా లెబనాన్, ఇరాన్ మద్దతు ఉన్న హిజ్బుల్లా మిలిటెంట్ సంస్థ టార్గెట్‌గా ఇజ్రాయెల్ దాడులను తీవ్రతరం చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.

# మెదక్ పట్టణం కోర్టు ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పి .హెచ్. సి ప్రారంభించిన హైకోర్టు జడ్జి విజయసేనారెడ్డి

- కోర్టు పరిసరాలు పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయని సంతృప్తి చెందిన హైకోర్టు జడ్జి
- బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం,సన్మాన కార్యక్రమం
- మెదక్ చర్చిలో ప్రార్థనలు నిర్వహించిన హై కోర్ట్ జడ్జి విజయ సేనా రెడ్డి
- మెదక్ పట్టణంలో పర్యటించిన హైకోర్టు జడ్జి విజయ సేనా రెడ్డి




మెదక్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : కోర్టు ప్రాంగణంలో అందుబాటులోకి వైద్య సేవలు తీసుకురావడం శుభ పరిణామం అని హైకోర్టు జడ్జి విజయ సేనా రెడ్డి తెలిపారు. శనివారం మెదక్ పట్టణానికి విచ్చేసిన ఆయన కోర్టు ప్రాంగణంలో పీహెచ్సీ ని ప్రారంభించారు, స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకుని, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల పనితీరుకు ఆదర్శంగా నిలిచారు. అనంతరం కోర్టు పరిసరాలు పరిశీలించి పరిశుభ్రతకు ప్రశాంత నిలయాలుగా దర్శనమివ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన. సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు కొన్ని సమస్యలు హైకోర్టు జడ్జి విజయసేనారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు కోర్టు బిల్డింగ్ శాంక్షన్ చేయడం గురించి, లైబ్రరీ ఏర్పాటు, న్యాయవాదులకు క్వార్టర్స్ నిర్మాణం , కోర్టులో జడ్జీలు నియమించుట, ఐదు బ్లాక్ ల బిల్డింగ్ శాంక్షన్ , జడ్జి సంబంధించిన వివరాలను వినతిపత్రం రూపంలో అందించడం జరిగింది. తదుపరి చర్యలపై దృష్టి సారిస్తారని హైకోర్టు జడ్జ్ తెలిపారు. తదుపరి మెదక్ చర్చిని పరిశీలించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జి వెంటమెదక్ జిల్లా జడ్జి లక్ష్మి శారద, సీనియర్ సివిల్ జడ్జి జితేందర్,మెదక్ జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్ చంద్, నర్సాపూర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అనిత, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ గౌడ్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీపతిరావు, న్యాయవాదులు ప్రతాపరెడ్డి, జనార్దన్ రెడ్డి బాలయ్య , శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, చిరంజీవి. రవి గౌడ్ జిల్లా పాలన యంత్రాంగం బార్ అసోసియేషన్ ప్రతినిధులు పోలీస్ రెవిన్యూ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఏడుపాయల వనదుర్గ అమ్మవారిని దర్శించుకున్న హై కోర్ట్ జడ్జి విజయసేన్ రెడ్డి

- హరిత హెూటల్ లో పోలీస్ గౌరవ వందన స్వీకరించిన హై కోర్ట్ జడ్జి
- పూల బొకేలతో ఘనంగా స్వాగతం పలికిన-మెదక్ జిల్లా జడ్జి లక్ష్మి శారద, సీనియర్ సివిల్ జడ్జి జితేందర్, ఎస్పీ ఉదయ్ కుమార్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు









మెదక్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : మెదక్ జిల్లా హైకోర్టు జడ్జి జస్టిస్ విజయ్ సెన్ రెడ్డి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాతను దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ప్రిన్సిపల్ నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్ చంద్, నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి అనిత, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ గౌడ్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీపతిరావు, న్యాయవాదులు ప్రతాపరెడ్డి, జనార్దన్ రెడ్డి బాలయ్య , శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, చిరంజీవి. రవి గౌడ్ జిల్లా పాలన యంత్రాంగం బార్ అసోసియేషన్ ప్రతినిధులు పోలీస్ రెవిన్యూ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బుల్లెట్ కంటే శక్తివంతమైనది బ్యాలెట్

-స్థానిక పోరుపై యువత సన్నద్ధం.
-ఎక్కువ స్థానాల్లో యువ నాయకత్వమే బరిలోకి దిగే అవకాశం.
-రిజర్వేషన్ల ఖరారు కోసం ఎదురుచూపులు






రాయికోడ్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలో స్థానిక ఎన్నికల పోరుకు యువత రాణరంగానికి సిద్ధపడుతున్నారు. చాలా గ్రామలలో రిజర్వేషన్లు అనుకులిస్తే పోటీ చేసేందుకు యువత ఆసక్తి చూపుతున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు ఏర్పాటు చేస్తుంది. స్థానిక పోరుకు యువత సన్నదం స్థానిక ఎన్నికల్లో తమ అదృష్టన్ని పరీక్షించుకునేందుకు యువత సిద్ధపడుతున్నారు. ఒకవైపు ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి యువ నాయకులు చొరవ చూపుతున్నారు. మరోవైపు గ్రామంలోని ముఖ్య నాయకులను కలుస్తూ వారి ఆసిస్సులు పొందేందుకు యత్నిస్తున్నారు. రిజర్వేషన్లు అనుకులిస్తే సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ఆశావహులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గ్రామ పంచాయతీలు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు యువనాయకులు ప్రారంభించారు. ఓటరు జాబితా రూపాకల్పన, పోలీగ్ కేంద్ధాల గుర్తింపు తదితర పనుల్లో యంత్రాగం నిమగ్నమైనంది. దింతో వచ్చే ఎన్నికల్లో సగాని కంటే ఎక్కువ స్థానాల్లో యువ నాయకత్వమే బరిలోకి దిగే అవకాశం కనిపిస్తుంది. ఆసక్తి ఆందోళన పోటీకి ఆసక్తి చూపుతున్న యువకులు ఇప్పటికే కధన రంగంలోకి దుకేశారు. నిత్యం జనంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. ప్రజల్లో గుర్తింపు పొందేందుకు శత విధాలుగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు పల్లెల్లోని సీనియర్ నాయకులు. మాజీ సర్పంచులు ఓటర్లను ప్రభావితం చేసే నేతలను కలుస్తున్నారు. కానీ ఎక్కడ తమ మనస్సులో మాట బయట పెట్టడం లేదు రిజర్వేషన్ తమకు అనుకూలిస్తుందో లేదోనని ఆశావహులను ఆందోళనకు గురిచేస్తుండడమే అందుకు కారణం రిజర్వేషన్ కలిసోస్తే అప్పుడు రంగంలోకి దిగాలని భావిస్తున్నారు.

---

# ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన మాజీ మార్కెట్ చైర్మన్ యేసప్ప



రాయికోడ్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రాయికొడ్ మండల కేంద్రములో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ మందిరానికి శనివారం నాడు రాయికోడ్ మండల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యేసప్ప తన వంతు సహాయంగా 1,51000/- రూపాయలను విరాళంగా అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గుడి ఆలయానికి విరాళం అందించడంలో ఆ భగవంతుడు నాకు సహాయంగా నేను చేసే ప్రతి మంచి పనిలో తోడుగా ఉండి నా సంపదలో ఆయన శక్తి ఉండడం వల్ల నేను విరాళం అందించే స్థాయిలో ఉన్ననని అన్నారు.భగవంతుని లీల లేనిది మనం ఏది సాధించలేమని మానవులమైన మనం తెలుసుకోవాలి అన్నారు.నేను చేసే ప్రతి పని నా కుటుంబం కోసమే కాకుండా నిరుపేద కుటుంబంలో ఉన్న పేదలకు నా వంతు సహాయంగా సహాయాన్ని చేస్తూ ఉంటానని అన్నారు.అల సహాయం చేసిన రోజు నా మనసంతా మనశ్శాంతి గా ఉంటుంది అని తెలిపారు. అంతే కాకుండా మనం సంపాదించే సంపదలో కనీసం భగవంతుని పేరు మీద మనకు తోచినంత ధనం దేవునికి ఇవ్వడములో తప్పులేదు అన్నారు.మనం దేవునికి ఎంత ఇస్తే అంత సంపద మనకు కలుగజేస్తాడు అని అన్నారు. ఈ కార్యక్రమములో రాయికొడ్ మాజీ జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్,మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్,రాయికొడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

---

# చినుకు పడితే చిత్తడే ఆధ్వానంగా గారకుర్తి రోడ్డు

**- ఈ రోడ్డుపై ప్రయాణం నరకమే**



కొండాపూర్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : అధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వంతో గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, చినుకు పడితే చిత్తడిగా మారి రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని ఈ రోడ్డుపై ప్రయాణం ఉంచాలంటే నరకంగా భావిస్తున్నామని గారకుర్తి గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. తొగరపల్లి ప్రధాన రహదారి నుంచి గారకుర్తి వరకు 5 కిలోమీటర్లు మేర ఉన్న ఈ రోడ్డు పూర్తిగా ద్వంసమై గుంతల మయంగా మారింది. ప్రస్తుతమి గ్రామానికి బస్సు సౌకర్యం కూడా లేదు. దీంతో చదువుకోడానికి తొగర్ పల్లి వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడినప్పుడు మరింత ఇబ్బంది పడుతున్నారు. గారకుర్తి గ్రామం నుంచి సంగారెడ్డి సదాశివపేట పట్టణాలకు వెళ్లి చదువుకునే కళాశాల విద్యార్థులు కూడా ఆటోలో వెళ్లేటప్పుడు చాలా ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత వేసిన రోడ్డు మళ్లీ అధికారులు పట్టించుకున్న పాపాన లేదు. ప్రస్తుతం ఈ రోడ్డు 5 కిలోమీటర్ల మేరా గుంతలు ఏర్పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తుగర్ పల్లి ప్రధాన రహదారి నుంచి గ్రామానికి వెళ్లాలంటే సమయం 15 నుంచి 20 నిమిషాలు కానీ ప్రస్తుతం ఈ వర్షాలు తాకిడితో రోడ్డు పూర్తిగా ధ్వంసం అవ్వడం వలన 40 నుంచి 50 నిమిషాల సమయం పడుతుంది. రైతులు తమ పొలాల్లో పండించిన కూరగాయలు కూడా అమ్ముకోవడానికి మార్కెట్ కి వెళ్లాలంటే కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా గ్రామం నుంచి కొండాపూర్ మండల కేంద్రానికి ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రికి గర్భిణులు కానీ, లేదా భూములు గాని ఫ్లాట్స్ గాని రిజిస్ట్రేషన్లు చేయించుకోవడానికి తాహశీల్దార్ కార్యాలయానికి వెళ్లడానికి గాని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు కొండాపూర్ మండల కేంద్రానికి వెళ్లాలంటే ఈ గారకుర్తి రోడ్డు వల్ల గారకుర్తి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు మీద గోతుల్లో నీరు నిలుస్తుండటంతో గుంతలు గమనించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలాంటి రోడ్డులో ప్రయాణించాలంటే నరకం కనబడుతుందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని కోరుతున్నారు. వీలైతే ఈ రోడ్డుపై కొత్త రోడ్డు వేయించారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను మెతుకు సీమ పత్రిక ద్వారా కోరుతున్నారు.





# మాదిగలు పారిశ్రామిక రంగం లో అభివృద్ధి చెందాలి

**- మిక్కీ ప్రెసిడెంట్ సుంచు రాజ్ కుమార్**







సంగారెడ్డి,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : మాదిగలు పారిశ్రామిక రంగం లో అభివృద్ధి చెందాలి అని మిక్కీ ప్రెసిడెంట్ సుంచు రాజ్ కుమార్ అన్నారు.శనివారం సంగారెడ్డి పట్టణం జడ్పీ సమావేశం మందిరంలో జరిగిన జిల్లా స్థాయి పారిశ్రామిక అవగాహన సదస్సు లో మిక్కీ ప్రెసిడెంట్ సుంచు రాజ్ కుమార్ మాట్లాడుతూ మాదిగలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలి అని ఆర్థికంగా ఎంతో వెనకబడివున్నా మాదిగలు మిక్కీ సంస్థను ఉపయోగించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలి అని తెలిపారు సమావేశం లో జిల్లా పరిశ్రమల సంస్థ జనరల్ మేనేజర్ తులసి నాయక్ మాట్లాడుతూ దళిత గిరిజనులు పరిశ్రమలు స్థాపించుటకు జిల్లా పరిశ్రమల కేంద్రం సహాయం తీసుకోవాలి అని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ ఎక్స్యూటివ్ డైరెక్టర్ రామ చారీ మాట్లాడుతూ కార్పొరేషన్ లోన్స్ తీసుకొనుటకు తమను సంప్రదించాలి అని తెలిపారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏం ఎస్ ఏం ఈ నుండి కోటేశ్వర రావు వివిధ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో మిక్కీ ప్రధాన కార్యదర్శి బక్క నరసింహ, కోశాధికారి ఉట్కూరి సత్యేంద్ర కుమార్, ఉపాధ్యక్షులు అవునూరి సుధాకర్, పొట్ట మాధవి ఆర్గనైజేషన్ సెక్రటరీ కక్కెరావాడ శ్రీనివాస్,కమిటీ మెంబెర్స్ భాస్కర్, గుమ్మడి సతీష్, అనిల్, ఒగ్గు నగేష్ మరియు సంగారెడ్డి జిల్లా ప్రతినిధులు కాశపాగ ఇమ్మయ్య,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మనిటరింగ్ సభ్యులు రాయి కోటి నర్సింలు,చింతల గట్టు శివరాజ్,హేమనంద్, ఆయిదాల సునీల్ రాంచందర్, ప్రభాకర్,అశోక్, మైనంపల్లి కిషన్. పల్లె కిష్టయ్య లక్ష్మన్న వేణు. వినోద్ రత్నం,అలెగ్జాండర్, రాజేందర్, కుమార్.శంకరయ్య రాములు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

---

# వైభవంగా దేవిదేవతల విగ్రహాల ఊరేగింపు మహోత్సవం





రాయికోడ్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని హనుమాన్ మందిరం పునఃప్రారంభం మహోత్సవంలో భాగంగా శనివారం హనుమంతుడికి అభిషేకం ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి భక్తులందరూ భక్తిశ్రద్ధలతో భజన చేసుకుంటూ, పురవిధులగుండా దేవిదేవతల విగ్రహాల ఊరేగింపు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు,అలాగే ఆలయ సన్నిధిలో అర్చకుల ద్వారా మంటప ప్రవేశం పుణ్యావాచనము,ఋత్విక వరణము, దేవతలకు మంటపఆహ్వానము,సర్వతో భద్రమండలం,వాస్తు మండలం,నవగ్రహ మండలం,ఆహ్వానము, స్థాపణము,పూజనం,అగ్నిమంథనం,విగ్రహాలకు ధాన్యాధివాసం,నవగ్రహ హెూమం,జలదివాసం,తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించి మహాహారతి ఇచ్చి తీర్థప్రసాదాల వితరణ చేయడం జరిగింది.

---

# ప్రజలు పుకార్లను విశ్వసించకూడదుబీ పశువుల వల్ల జరిగిన సంఘటన హానికరమైన చర్య కాదు

**- డీఎస్పీ సత్తయ్యగౌడ్**



సదాశివపేట,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట పట్టణంలోని 11వ వార్డులోని హనుమాన్ మందిరంలో వినాయక విగ్రహం మాయమైనట్లు ఇటీవల వచ్చిన ఫిర్యాదును డీఎస్పీ సత్తయ్యగౌడ్ పరిష్కరించారు. పోలీసుల విచారణలో, విగ్రహం ప్రమాదవశాత్తూ పశువుల వల్ల పగులగొట్టబడిందని, మానవ చర్య లేదా తప్పిదాల వల్ల కాదని తేలింది.డీఎస్పీ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. 15వ తేదీ రాత్రి నుంచి 16వ తేదీ తెల్లవారుజామున 4:30 గంటల వరకు ఆలయంలోకి భక్తులెవరూ రాలేదని సీసీటీవీ ఫుటేజీలో తేలింది. ఈ సమస్యను ఆలయ కమిటీ సభ్యులు ఉదయం 9:20 గంటలకు మాత్రమే గమనించారు. వర్షం సమయంలో ఒక పశువుల సమూహం ఆలయ ప్రాంతంలోకి ప్రవేశించింది, మరియు ఒక ఆవు దేవత ముందు ఉన్న పూల మలం భంగం చేస్తున్నప్పుడు విగ్రహం విరిగిపోయింది.ప్రజలు వాస్తవాలు గ్రహించి వదంతులను నమ్మవద్దని డీఎస్పీ గౌడ్ కోరారు. హిందూ సంఘాలు లేవనెత్తిన ఆందోళనలను ఆయన ప్రస్తావించారు మరియు సమాజంలో శాంతిని కాపాడేందుకు పటిష్టమైన నిఘా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐ మహేష్కుమార్గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# 102 వాహనం బాలింతలకు వరం



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : అమ్మకు ఆత్మీయతతో బిడ్డకు ప్రేమతో... అనే నిదాదంతో ప్రారంభించిన టువంటి 102 వాహనం బాలింతల పాలిట వరంల కల్పించిన గత ప్రభుత్వం ఎంతోమంది బాలింతలకు రవాణా సౌకర్యానికి ఉపయోగించుకుంటున్నారు. 102 వాహనంలో పైసా ఖర్చు లేకుండా ఉచితంగా సేవ చేస్తూ బాలింతలను ప్రతిరోజు వారి వారి గ్రామాలకు వెళ్లి తీసుకొని వచ్చి హాస్పిటల్లో చెకప్ చేపిచ్చి మళ్ళీ తిరిగి వారి గమ్యాలకు చేరుస్తు 102 బాలింతలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రైవేటు వాహనాలు ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్న పేదలకి వరంలా సమకూర్చిన 102 వాహనాలు గర్భిణీ స్త్రీలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రసవ అనంతరం తల్లి బిడ్డలను వారి ఇంటికి తీసుకెళ్లడానికి ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి డబ్బులు పెట్టుకోలేని పేదలకు ఎంతగానో ఉపయోగించుకొంటున్నారు. గర్భం దాల్చిన మొదటి నెల నుండి వారి గ్రామాలలో ఉన్నటువంటి ఆశ కార్యకర్త ల ద్వారా జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చి రక్త పరీక్షలు చెకప్ లు చేపించి మరియు వారి వారి గ్రామాలలో వదిలిపెట్టడం జరుగుతుంది. ఇంకా ఎక్కువగా 102సేవలను ఉపయోగించుకోవాలని డాక్టర్లు కోరుతున్నారు. పైలెట్ దేవయ్య ఎం చంద్రకాంత్ లను డాక్టర్లు అభినందిస్తున్నారు.

---

# పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం



సిద్దిపేట స్టాఫ్ రిపోర్టర్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : రాత్రి గౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని “సింగాయపల్లి” గ్రామంలో పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమని నిర్వహించారు. గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ స్కూల్ కాలేజీకి వెళ్లే పిల్లల ప్రవర్తనను గమనించవలసిన బాధ్యత తల్లిదండ్రులది అవసరం మేరకే సెల్ ఫోన్ వాడాలి, గూగుల్ పే, ఫోన్ పే చేసేటప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. మద్యం సేవించి నియంత్రణ కోల్పోయి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం మూఢనమ్మకాలు నమ్మవద్దు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి . గ్రామాలలో ప్రజల మధ్య కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇంట్లో ఉన్న యువకులు, పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలి, ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎలాంటి స్నేహితులతో తిరుగుతున్నారు గమనిస్తూ ఉండాలి. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు సహకరించాలి. మూఢనమ్మకాలు,రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, హరిప్రసాద్, బిక్షపతి, ప్రకాష్, శైలజ, నాటకం పాటల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# ఉసిరికపల్లి రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



హత్నూర,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : శివ్వంపేట మండలంలోని జగ్గయ్య తాళ్లపల్లి భీమ్లా తాండ లకు చెందిన కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరం అని బహుజన సమాజ్ పార్టీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుతాడి నర్సింలు అన్నారు. శనివారం ఆయన నర్సాపూర్ బిఎస్పి నియోజకవర్గ నాయకులతొ కలిసి ఆయా కుటుంబాలను పరామర్శించారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఏడుగురు ఒకే కుటుంబానికి చెందిన వారు మృతి చెందడంతో మనుసు కలిసివేసిందని ఆవేదన చెందారు. ప్రభుత్వం వెంటనే చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ప్రమాదంలో మరణించిన వారికి ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం ఇవ్వాలని ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు తాళ్ళ జనార్ధన్ గౌడ్, సారా రవి గౌడ్, విగ్నేశ్వర్ గౌడ్, సత్యనారాయణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

# రైతు భరోసా లేనట్టేనా మాజీ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్



అందోల్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : వానాకాలం రైతు భరోసా ను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని తుమ్మల చేసిన ప్రకటనపై మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి ఆగ్రహం వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా వేయాల్సిందేనని చింత ప్రభాకర్ డిమాండ్ వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగింది. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు వీపు చింతపండు చేస్తారు ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదు రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారు. కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు మేము రూ. 15 వేలు ఇస్తామన్న సిపాయి ఎక్కడ?పేదల కడుపు కొట్టి రూ. లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులుంటాయా మీరుచెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7500 ఇచ్చేందుకు పైసలు లేవా? పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశావ్ నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నావ్ రుణమాఫీ మోసం చాలదన్నట్లు ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే. లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ముట్టడిస్తాం రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేది లేదు.

---

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : శంకరంపేట్ మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రైతుబంధు ఇచ్చిన మాటను తప్పినందుకు శనివారం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు పట్టణంలోని ముఖ్యమంత్రి దిష్టిబొమ్మని దగ్ధం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలం రైతు బందును ఇస్తామని చెప్పి మేము అధికారంలోకి రాగానే డిసెంబర్ 9వ తారీఖున 7500 రూపాయలు రైతు భరోసా కింద ఇస్తామని చెప్పి ఈ వర్షాకాలం రైతు బంధు మొత్తానికే రైతుబంధు ఇవ్వట్లేదు అని చావు కబురు సల్లగా చెప్పినట్లు మంత్రి ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు .ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్,తాజా మాజీ జెడ్పిటిసి రవీందర్ నాయక్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులుసురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ రమేష్,మండల కో ఆప్షన్ యాదుల, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాణిక్ రెడ్డి,అంజయ్య వైస్ చైర్మన్,సుభాష్,దత్తు ఎంపిటిసి,జంగం రాఘవులు టౌన్ ప్రెసిడెంట్,పులి సాయిలు పార్టీ అధ్యక్షులుసారా అశోక్,ఆగమయ్యా కోల్లపల్లి,వీరయ్య వార్డ్ నెంబర్ వడ్డే నాగయ్య,రాములు వార్డు సభ్యులు,ర్యాఖల శ్రీనివాస్, మంగలి రాములు,లక్ష్మయ్య,లోక కిషన్,సాయిలు,సంగ్రామ్ నాయకుడు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కాసాలలో ఘనంగా గృహ వెలుగు పండుగ






హత్నూర,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : దక్షిణ ఇండియా సంఘం సి.ఎస్.ఐ కాసాల పాస్టేట్ నందు ఘనంగా గృహ వెలుగు పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్, కొన్యాల, కాసాల, పాస్టేట్ ఇన్చార్జి గురువులు రెవ రెండ్ సందీప్, అమృత రావు, కాంతరావు, గురువులు హాజరై మాట్లాడుతూ ఒకరి పట్ల ఒకరు ప్రేమ అభిమానం కలిగి ప్రతి మానవుడు దైవచింతన కలిగి ఉండాలని ఉండాలని భూలోకంలో చేసిన మంచి కార్యాలే పరలోకంలో మోక్షం లభిస్తుందని వాక్య పరిచర్య చేశారు. సంఘంలోని స్త్రీలందరూ తెల్లటి వస్త్రాలు ధరించి చేతిలో క్యాండిల్స్ వెలిగించి గ్రామ పూర విధులకుండా సంగీత వాయిద్యాలు ఆటపాటలతో ఘనంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ వద్దకు చేరుకొని సిలువ చుట్టూ దీపాలు వెలిగించి ప్రతి గృహమునకు ఇలాంటి వెలుగులు విరజిల్లాలని ఆ భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పాముల భాస్కర్ ,నాయి కోటి ప్రభాకర్,గూడెపు లక్ష్మణ్, సాకలి సుభాష్,నీరుడి దాస్, పాముల సాగర్, బేగరీ గిరి ప్రసాద్, రమేష్,స్త్రీల సెక్రటరీ గీత భాస్కర్, సంఘంలోని స్త్రీలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

---

# దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

- అట్రాసిటీ కేసు నమోదైనా నేటికీ అరెస్ట్ చేయలేదు.
- ప్రజా నాయకుల నీడలో నిందుతులు.
- సి పి ఏం డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు, ఎం ఆర్ పి ఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పురే ప్రభాకర్, జాతీయ మాలమహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి అక్కుల పెంటయ్య



మెదక్ స్టాఫ్ రిపోర్టర్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : మెదక్ జిల్లా కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో దళితులపై జరిగిన సంఘటన హేయమైన చర్య అని సి పి ఏం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు, ఎం ఆర్ పి ఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పురే ప్రభాకర్, జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచారం కార్యదర్శి అక్కుల పెంటయ్య అన్నారు. శనివారం దాడికి గురైనా దళితులతో వారు కలిసి, విలేకర్లతో మాట్లాడుతూ ఒకవైపు అంతరిక్షంలోకి వెళ్తున్న సైన్స్ ఒకవైపు ఉంటే నేడు గ్రామాలలో అంటూ ముటు అంటూ దళితులపై నేటికీ దాడులు నిర్వహిస్తూ మానసికంగా శారీరకంగా హింసిస్తున్న సందర్భాలు అనేకం జరగడం సిగ్గుచేత్తన్నారు. కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో బతుకమ్మలు ఆడుతున్న సందర్భంలో కరెంట్ పాయిందని ఫోన్ టార్చ్ వేసుకొని పక్కనుండి వస్తున్న దళిత యూవకుడు రమేష్ నీ అమ్మాయి ఫోటో తీసావు అంటూ భూతుమాటలు తిడుతూ భౌతిక దాడి చేయడం సరైనదికాదని వరన్నారు. తన కొడుకుని ఎందుకు కొడుతున్నారు ఎందుకు తిడుతున్నారని అడగడానికి వచ్చిన రమేష్ తండ్రి పై కూడా భూతుమాటలు తిట్టడంతో అక్కడినుండి వారింటికి వెళ్లిపోయిన వెంటాడి వెంటాడి దళితుల ఇండ్లలోకి చొరబడి కొట్టడం ఏంటని ప్రశ్నించారు. చుట్టుప్రకళ ఉన్న తోటి దళితులు అడిగిస్తే మీ మాదిగ లంజకొడుకులకు బాగా ఎక్కువైంది ఏమి పీకుతారురా అంటూ రాళ్లతో, కట్టెలతో ఐలి రాములు, నవీన్, కిరణ్, నరేష్, కషర్ల గోపాల్, ధర్జన మల్లమ్మ లు చిన్నలచికారీ శేఖయ్య, ధనయ్య, దేవయ్య, సౌందర్య, పాపవ్వ, రమేష్ పై పిడి గుద్దులు గుద్దుతూ, రాళ్లతో, కట్టెలతో దాడిచేసారన్నారు. విషయం తెలుసుకున్న పోలీస్ వారు వీడియోస్ తీస్తుంటే ట్యాబ్లు గుంజుకునే ప్రయత్నం చేయడం అంటే ఎంతగా కసితో దళితులపై దాడి చేసారో అర్థం అవుతుందాన్నారు. గ్రామంలో కులాలకు అతీతంగా ఓట్లు వేసి గెలిపించిన స్థానిక తాజా మాజీ సర్పంచ్ ఇరువర్గాలకు నచ్చచెప్పి మాట్లాడాలిసిపోయి నిందితుల పక్షాన రాజకీయ నాయకులతో కలిపిస్తూ అండగా నిలబడటం దూర్మార్గమన్నారు. బాధితులను పరామర్శించాల్సిన ప్రజా ప్రతినిధి ఇలా చేయడం సిగ్గుచేట్టన్నారు. నిందితులపై 11వ తేదీన sc, st అట్రాసిటీ కేసు నమోదైనా నేటివరకు ఎందుకు అరెస్టు చేయలేదో అధికారులు చెప్పాలని డిమాండ్ చేసారు. నర్సాపూర్ నియోజకవర్గంలో నర్సాపూర్, కౌడిపల్లి, శివ్వంపేట, కొల్చారం, వెల్దుర్తి అన్ని మండలంలో దాడులు జరుగుతున్న అధికారులు అవగాహనా సాధస్సులు జరపాకపోవడం వారి నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని మండిపడరు. కావున వెంటనే కేసు నమోదైనా నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమైండ్ కు పంపాలని డిమాండ్ చేసారు లేని పక్షంలో పెద్ద ఎత్తున్న ప్రజా, దళిత సంఘాలతో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో దళిత జర్నలిస్టులు జైపాల్ ఎం ఆర్ పి ఎస్ సంజీవులు, దళితులు దుర్గయ్య, పాపయ్య, దేవయ్య, తదితరులు ఉన్నారు.

---

# విగ్రహ ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- సదాశివపేట్ బంద్ కు హిందూ సంఘాల పిలుపు




సదాశివపేట,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : స్థానిక ప్రభు మందిర్ దగ్గర ఉన్న హనుమాన్ మందిరంలోని గణేష్ విగ్రహం మరియు హనుమంతుని విగ్రహానికి ధ్వంసం చేసినందుకు నిరసనగా విశ్వహిందూ పరిషత్ మరియు హిందూ సంఘాల పిలుపుమేరకు నేడు సదాశివపేట పట్టణంలో బంద్ నిర్వహించడం జరిగింది. సదాశిపేట బందుతోపాటు పురవీధుల గుండా నిరసన ర్యాలీ నిర్వహిస్తూ ప్రతి మందిరం దగ్గర హనుమాన్ చాలీసా పారాయణము, లింగాష్టక పారాయణము చేసుకుంటూ వెళ్లి స్థానిక పోలీస్ స్టేషన్లో డిఎస్పీ కి మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ చర్యకు పాల్పడిన వారిని వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని డిఎస్పీ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు, బజరంగ్దళ్ నాయకులు, హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# హత్నూర మండలంలో కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆకస్మిక పర్యటన

- మండల కేంద్రమైన హత్నూరలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తహశీల్దార్ కార్యాలయం రికార్డు తనిఖీ రెసిడెన్షియల్ హాస్టల్, కేజీబీవీ ,తనిఖీ.






హత్నూర,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలో శనివారం జిల్లా కలెక్ట క్రాంతి వల్లూరి శనివారం ఆకస్మిక పర్యటన చేశారు.ఉదయం నుండి మధ్యాహ్నం వరకు తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,తహశీల్దార్ కార్యాలయం ను, రెసిడెన్షియల్. కెజిబివి పాఠశాలను, పరిశీలించారు.ఈ సందర్భంగా రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి బోనజం ఎలా వుంది అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని, మెరుగైన విద్య అందించాలని ప్రిన్సిపల్ కు ఆదేశించారు. కస్తూరిబా పాఠశాల విద్యార్థులలో భోజనం ఎలా ఉన్నాయి ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా తరగతులు ఎలా చెప్తున్నారని విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు వసతి గృహ పరిసరాలు పరిశు భ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ కు ఆదేశించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు . ఈ సందర్భంగా ఆసుపత్రి లో రోగులతో మాట్లాడారు . ఆస్పత్రిలో వైద్యులు రోగులకు ఎలాంటి వైద్యం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. సీజన్ అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నియంత్రించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అనారోగ్యం మారిన పడిన వారికి సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో.తహశీల్దార్ పర్వీన్ షేక్. ఎంపీడీవో శంకర్. ఆర్ ఐ శ్రీనివాస్ సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# రైతు భరోసా లేనట్టేనా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్

- అసెంబ్లీ ఎన్నికల సమయంలో గొప్ప గొప్ప పథకాలు తెస్తామని పెద్ద పెద్ద మాటలు చెప్పిన కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చాక కొత్త గొప్ప పథకాలేమో గానీ ఉన్న పథకాలను ఎలా ఊడగట్టాలో ఆలోచిస్తున్నారు.



సంగారెడ్డి,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : వానాకాలం రైతు భరోసా ను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే..వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని తుమ్మల చేసిన ప్రకటనపై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆగ్రహం...వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా వేయాల్సిందేనని చింత ప్రభాకర్ మాండ్...వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది...రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగింది. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు..మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు...సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు వీపు చింతపండు చేస్తారు..ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు.... అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదు...రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారు..కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు...మేము రూ. 15 వేలు ఇస్తామన్న సిఫాయి ఎక్కడ?.పేదల కడపు కొట్టి రూ. లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులుంటాయా?మీరుచెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7500 ఇచ్చేందుకు పైసలు లేవా?....పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశావ్...నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నావ్..రుణమాఫీ మోసం చాలదన్నట్లు...ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే. లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ముట్టడిస్తాం...రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది. రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ ను వదిలేది లేదు

---

# గుర్తు తెలియని మగ వ్యక్తి శవం



సంగారెడ్డి,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : శనివారం ఉదయం అందజ 06.00 గంటలకు ఒక మగ వ్యక్తి పేరు వెంకటేష్ తండ్రి: రాములు వయసు 35 సంవత్సరాలు, సృహ లేకుండా పడి ఉండడంతో, పాత బస్టాండ్ ఆర్టీసీ కంట్రోలర్ మెట్టు కిషన్ పైన తెలిపిన వ్యక్తిని చూసి 100 మరియు 108 కి ఫోన్ చేయగా, 108 సిబ్బంది వచ్చి పైన తెలిపిన వ్యక్తి కి సంగారెడ్డి ప్రభుత్వ హస్పత్రికు కు తరలించగా డ్యూటీ డాక్టర్లు చికిత్స నిర్వహిస్తుండగా అందాజా 07.56 గంటలకు వెంటిలేటర్ పైన చనిపోయినట్లు డ్యూటీ డాక్టర్ నిర్ధారించగా, శవాన్ని గుర్తింపు కోసం సంగారెడ్డి ప్రభుత్వ దవఖన మార్చురి గది నందు భద్రపర్చరు . పైన తెలిపిన మగ వ్యక్తి ఒంటి పైన క్రీం కలర్ ప్యాంట్, లేత ఆకు పచ్చ రంగు గల హాఫ్ టీ-షర్టు కలదు. కుడి కాలుకు గాయం అయి, హస్పిటల్ లో కట్టిన వైట్ బ్యాండ్ కలదు. ఎత్తు 5.7” కలదు. పిర్యాది మెట్టుకిషన్ తండ్రి:బాలయ్య, ఆర్టీసీ కంట్రోలర్ ఫిర్యాదు మేరకు సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ భాస్కర్ కేసు నమోదు చేశామని ఆచూకీ తెలిసిన వారు ఈ క్రింది ఫోన్ నంబర్లకు కు సమాచారం ఇవ్వవలసినది గా సంగారెడ్డి పట్టణ సీఐ భాస్కర్ మీడియా తో తెలిపారు.

# ద్విచక్ర వాహనం స్కిడ్ అయి ఇద్దరికీ తీవ్ర గాయాలు



కొండాపూర్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి మల్కాపూర్ చింతల తహర్ ఫంక్షన్ హాల్ దగ్గర శనివారం ఉదయం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ద్విచక్ర వాహనం మరియు స్కూటీ స్కిడ్ అయ్యి పడిపోవడం జరిగింది.ఇద్దరికీ బలమైన గాయాలు కావడం జరిగింది. సురేష్ తండ్రి పేరు చంద్రయ్య,గణేష్ ముని దేవునిపల్లి కొండాపూర్ మండలానికి చెందిన ఇద్దరు క్షతగాత్రులను 108 సిబ్బంది అయినా ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ చిరంజీవి పైలట్ జగదీష్ సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ లో 108 అంబులెన్స్ లో తరలించడం జరిగింది.

---

# నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన భారత రాష్ట్ర సమితి

సంగారెడ్డి,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతుభరోసా ఎగగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా రేపు అన్ని మండల కేంద్రాల్లో ఈ మేరకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ తీరుని ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ సూచన

---

# నల్ల బారిన తెల్ల బంగారం

- కనీసం పెట్టుబడి రాని వైనం
- దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు
- తమకు ప్రభుత్వమే ఆదుకోవాలని ఆ గ్రామాల రైతుల వేడుకోలు



పుల్కల్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంట చేతికి వచ్చే సమయంలో వరుణుడు ఒక్కసారిగా తమ ప్రతాపం చూపడంతో తెల్ల బంగార%శీ% నల్ల బంగారం గా తయారైంది పంట సాగు కోసం వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి పంట నువ్వు చావు చేసినప్పటికీ పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు కురవడంతో అత్తి పంట నల్ల పారిపోయింది అంతేకాకుండా తమ పంటలపై ఎన్నో ఆశలు పెట్టుకొని పరిటాల నువ్వు సావు చేశామని ఆయా గ్రామాల రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు ఆరువాలం కష్టపడి పండించిన పంట తమ కళ్ళముందే చెడిపోవడంతో పంట సాగు కోసం తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలి కనీసం తడిసిన పత్తికి ప్రభుత్వం ఒక క్వింటాలుకు రూ 12, 000 చెల్లిస్తేనే తమ పంట సాగు కోసం తెచ్చిన అప్పులు కొంత మేరకు తీరుతాయన్న ఆశ ఉంది కానీ రాష్ట్ర ప్రభుత్వం పత్తి ధర ఇప్పటికీ నిర్ణయించకపోవడం తో ఆయా గ్రామాల రైతులు ఉక్కిరిబిక్కిరిబడుతున్నారు కేవలం పుల్కల్ మండలంలో పత్తి పంటను సుమారు 80 వేల ఎకరాలలో పత్తి పడను సాగు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి చైతన్య తెలిపారు కావున పత్తి నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన పత్తి పంట రైతులను సర్వేలు నిర్వహించి రైతులకు తగిన న్యాయం జరిగే విధంగా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఆయా గ్రామాల రైతులు వేడుకుంటున్నారు దేనియెడల రైతులకు గురువుల అన్నమే పాయసం లాగా చేసుకుని ఆత్మహత్యలకు పాల్పడే అవకాశాలు లేకపోతే ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే నష్టపోయినా రైతులను తక్షణమే ఆకకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

---

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



పటాన్ చెరువు,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : పటాన్ చెరు మండలం బీరంగూడ లో నివాసం ఉండే సాయి వరుణ్ రెడ్డి వయస్సు(24) సంవత్సరాలు..తన స్నేహితుడైన వేణుగోపాల్ రెడ్డి తో కలిసి లక్డారం గ్రామంలోని వారి స్నేహితుని ఇంటిలో ఒక ఫంక్షన్ కు హాజరు అయ్యి తిరిగి వస్తుండే క్రమంలో పటాన్ చెరు పట్టణంలోని శుక్రవారం జాతీయ రహదారి-65 లో గల శివాజీ విగ్రహ సమీపంలో సాయి వరుణ్ రెడ్డి నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదం జరిగింది.స్థానికులు పటాన్ చెరు పోలీసులకు సమాచారం చేరవేయగా..సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తీవ్రంగా గాయపడిన ఇరువురి స్నేహితులను పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ఇరువురిని పరిశీలించగా అప్పటికే సాయి వరుణ్ రెడ్డి చనిపోయాడని వైద్యులు నిర్ధారించారు. తీవ్రంగా గాయపడిన మరొక యువకుడిని మెరుగైన చికిత్స కోసం ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించామని..అలాగే మృతి చెందిన సాయి వరుణ్ రెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు పటాన్ చెరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

---

# మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక





గుమ్మడిదల,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : గుమ్మడిదల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవి గత సంవత్సరం పాటు ఖాళీగా ఉండడంతో ఆ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శనివారం సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు ఉపాధ్యక్షులు రాష్ట్ర ఉద్యమకారుడు మల్లేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బి నరహరి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు అనంతరం ఎన్నికైన నూతన అధ్యక్ష కార్యదర్శులను ఆయా గ్రామాల సర్పంచులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు శాలువాలతో సన్మానించారు.

# ప్రజల దాహర్తి తీర్చిన ఎన్ఎంఆర్ ట్రస్ట్

## - టిపిసిసి ఎస్సీసెల్ నేత సాల్మాన్ రాజ్



మెదక్,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : ఎన్ఎంఆర్ ట్రస్ట్ ప్రజల దాహర్తి తీర్చిందని టిపిసిసి ఎస్సీ సెల్ నాయకులు సాల్మాన్ రాజ్ తెలిపారు. పాపన్నపేట మండలం అన్నారం గ్రామంలో గత కొంత కాలంగా నీటి సమస్య ఉత్పన్నం కావడంతో విషయాన్ని కాంగ్రెస్ ఎంపీ కాంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. వెంటనే స్పందించిన అయన గ్రామానికి ఎన్ఎంఆర్ ట్రస్ట్ ద్వారా బోరు మోటారు ఇప్పించడం జరిగిందన్నారు. వెంటనే గ్రామంలోని బోరుబావి లో బిగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ కు గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోష ప్రసాద్ మైనార్టీ నాయకులు ఇస్మాయిల్ యూత్ కాంగ్రెస్ నాయకులు మిస్టర్ రవి,పాషా,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రజల గుమ్మం వద్దకు న్యాయసేవను తీసుకెళ్లాలి

- పేదవాళ్లకు సత్వర న్యాయం జరిగే దిశగా చర్యలు
- కొత్త చట్టాలు తీసుకురావడం ప్రజలకు చాలా మంచిది.
- మెదక్ జిల్లా న్యాయస్థానాల పనితీరు బేస్ హై కోర్ట్ జడ్జి గౌ జస్టిస్ విజయసేనా రెడ్డి కితాబు
- అత్యున్నత న్యాయ సేవలు అందించడంలో మెదక్ జిల్లా జడ్జి శ్రీ: గౌబీ లక్ష్మి శారద, పనితీరు అందరికీ ఆదర్శం
- జీవితంలో పైకి రావాలంటే కక్షలు కార్పన్యాలతో కాకుండా ప్రశాంతమైన జీవితం ప్రజలు అలవాటు చేసుకోవాలి
- మెదక్ జిల్లా పర్యటన ఎంతో సంతృప్తినిచ్చింది హైకోర్టు జడ్జి శ్రీ గౌ: జస్టిస్ విజయ్ సేనా రెడ్డి
- మెదక్ జిల్లా అల్లాదుర్గ్ మండలం హైకోర్టు జడ్జి గౌ: జస్టిస్ విజయ సేనా రెడ్డి
- నూతన కోర్టు కాంప్లెక్స్ ప్రారంభోత్సవం
- ఘనంగా స్వాగతం పలికిన-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఎస్పీ ఉదయ్ కుమార్, న్యాయమూర్తి రీటా లాల్ చంద్
- హైకోర్టు జడ్జి విజయసాయి రెడ్డి వారికిజిల్లా జడ్జి లక్ష్మి శారద జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ శాలువాలు మెమొంటోలతో సత్కరించారు..





మెదక్,బ్యూరో,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) : మెదక్ జిల్లాలో అల్లాదుర్గం మండల కేంద్రంలో నూతన సివిల్ కోర్టును ప్రారంభోత్సవానికి,మెదక్ జిల్లా జడ్జి గౌబీ లక్ష్మి శారద, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , ఎస్పీ ఉదయ్ కుమార్ సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి విజయ సేనా రెడ్డి అర్చకులు వేదమంత్రాలతో వరి వట్టం కట్టి పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదమంత్రాలతో ఘనంగా ఆశీర్వదించారు. కోర్ట్ కాంప్లెక్స్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం శిలాఫలకం ఆవిష్కరించారు. కోర్టు కాంప్లెక్స్ లో అర్చకులు నిర్వహించిన పూజా కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి. పాల్గొన్నారు. అనంతరం రీటా లాల్ చంద్ న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. నూతన కోర్టు కాంప్లెక్స్ లో హైకోర్టు న్యాయమూర్తి విజయసేనా రెడ్డి ఆధ్వర్యంలో రీ టా లాల్ చంద్ న్యాయమూర్తిగా కోర్టు నిర్వహించారు. తదుపరి మెదక్ జిల్లా జడ్జి లక్ష్మి శారద, సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని హైకోర్టు జడ్జి విజయసేనా రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఈ ప్రాంత వాసులకు సత్వర న్యాయం అందించే దిశగా న్యాయస్థానం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ప్రాంత వాసులకు శుభదినమైన రోజు అని అన్నారు. జీవితంలో పైకి రావాలంటే కక్షలు కార్పన్యాలతో రగిలిపోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణం అలవర్చుకోవాలని హితవు పలికారు.మెదక్ జిల్లా శంకరంపేట మండలం మా నాయనమ్మ తాతయ్య, ఈ ప్రాంత వాసులుగా నేను ఈ ప్రాంత వాసినే మెదక్ జిల్లా అనుబంధం చాలా గొప్పదని గర్వంగా చెప్పారు.నూతన సివిల్ కోర్టును ప్రారంభించుకోవడం వల్ల రేగోడు, శంకరంపేట్, అల్లాదుర్ ఈ ప్రాంత వాసులకు, పేద ప్రజలకు సత్వర న్యాయం దొరుకుతుందని అన్నారు. కొత్త చట్టాలు రావడం ప్రజలకు చాలా మంచిదని వివరించారు. సుప్రీం కోర్ట్ జడ్జిమెంట్ ప్రకారం మెయింటెనెన్స్, కేసులు త్వరగా పరిష్కారం చేయాలని. చైల్డ్ కస్టడీ, విడాకులు, క్రిమినల్ సంబంధించిన కేసులు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలన్నారు. ఈరోజు చాలా సంతోషం కరమైన రోజు నా జీవితంలో మరిచిపోను రోజుగా గుర్తుంటుంది అన్నారు. మార్పుతోనే సమాజం ముందుకు పోతుందని చట్టాలు పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని సివిల్ కేసులు పరిష్కరించే విషయంలో లాయర్లు నిర్భయంగా చట్టంలోని నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజాస్వామ్యం ఉన్న రోజులు వివాదాలు ఎక్కడో ఒక చోట జరుగుతూనే ఉంటాయని తద్వారా కేసులు నమోదు అయినప్పుడు లాయర్లు ఉంటారు పరిష్కారానికి కోర్టులు కూడా ఉంటాయన్నారు. జిల్లాలో లీగల్ సర్వీస్ అథారిటీ విజయపథంలో ముందుకు పోతుందని తెలిపారు.అనంతరం మెదక్, నర్సాపూర్, జోగిపేట సంగారెడ్డి నారాయణఖేడ్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెమొంటోలు శాలువాలతో హైకోర్టు జడ్జి విజయసేన్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్ చంద్, నర్సాపూర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అనిత, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ గౌడ్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీపతిరావు, న్యాయవాదులు ప్రతాపరెడ్డి, జనార్ధన్ రెడ్డి బాలయ్య , శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, చిరంజీవి. రవి గౌడ్ జిల్లా పాలన యంత్రాంగం బార్ అసోసియేషన్ ప్రతినిధులు పోలీస్ రెవిన్యూ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# జహీరాబాద్ లో ఘనంగా ప్రారంభమైన సిపిఎం జిల్లా మహాసభలు

- ఎరుపెక్కిన ఎర్రగడ్డ జహీరాబాద్ - జిల్లా నలుమూల నుండి కదిలి వచ్చిన సిపిఎం శ్రేణులు - రైతులు మహిళల ఆనందోత్సవాల మధ్య కోనసాగిన డప్పుల దరువు - బాణాసంచాలు పేల్చి సంబరంగా త్వరలో వచ్చిన కార్మికులు - జాహిరాబాద్ పట్టణంలో ఆకర్షణగా సాగిన ఎర్ర జెండా ర్యాలీ - రెండు రోజులపాటు జరగనున్నా సిపిఎం జిల్లా 3 వ మహాసభలు

**సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 20 ( మెతుకు సీమ న్యూస్) :** సిపిఎం పార్టీ సంగారెడ్డి జిల్లా మహాసభలు శనివారం మొదటిరోజు ఘనంగా నిర్వహించారు. రెండు రోజులపాటు ఈ మహాసభలు జరుగుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు తెలిపారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి షెట్కర్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు ఆటపాటలతో డప్పు సప్పులతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.



అమరవీరులకు నివాళులర్పిస్తున్న రాష్ట్ర పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు మరియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.





జెండా ఎగరవేస్తున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వాజిద్అలీ



జహీరాబాద్ పట్టణంలో ఆకర్షణగా సాగిన ఎర్రజెండా ర్యాలీ





జిల్లా నలుమూలల నుండి కదిలి వచ్చిన సిపిఎం శ్రేణులు ఎరుపెక్కిన జహీరాబాద్



కళాకారుల డప్పుల నృత్యాలతో ఆకట్టుకున్న ప్రజానీకం రైతులు సిపిఎం పార్టీ శ్రేణులు విజయవంతమైన ర్యాలీ.




సభలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య



సభలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కారాములు




సభలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జె మల్లికార్జున్




సభలో మాట్లాడుతున్న పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి లక్ష్మి



జహీరాబాద్ పట్టణంలో ప్రారంభమైన సంగారెడ్డి జిల్లా పార్టీ 3వ మహాసభలు.





సభలో పాల్గొన్న ప్రజానీకం..













**అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు...**

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com